నష్టాలు మిగిల్చిన మినుము

- దారుణంగా పడిపోయిన దిగుబడులు
- గిట్టుబాటు కాని ధరలు
- ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు నష్టం
- అప్పులు తీరేదెలా అని రైతుల దిగాలు

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో మినుము సాగుకు వాతావరణం అంతగా అనుకూలించలేదు. విత్తనాలు చల్లిన నాటి నుంచి వర్షాలు పడటం, ముసురు వాతావరణం నెలకొని ఉండటంతో పంట దిగుబడిపై ప్రభావం చూపింది. నూజివీడు మండలంలో ఖరీఫ్ సీజన్ మినుము పంట దిగుబడులు దారుణంగా పడిపోయాయి. పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొంది. చేసిన అప్పులు ఎలా తీర్చాలా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే దిగుబడులు రాక, వచ్చినా గిట్టుబాటు ధర లేక రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా మినుము తీతలు, నూర్పుడి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

నూజివీడు: నూజివీడు మండలంలో సుమారు 1500 ఎకరాల్లో మినుము పంటను రైతులు సాగు చేశారు. ఇందులో వెయ్యి ఎకరాలకు పైగా ఒక్క గొల్లపల్లిలోనే సాగు చేశారు. మొర్సపూడి, మీర్జాపురం, పోలసానపల్లి, రామన్నగూడెం, హనుమంతులగూడెం, అన్నవరం తదితర ప్రాంతాల్లో మినుము పంటను సాగు చేశారు. సాగు చేసిన నాటి నుంచి అధిక వర్షాలకు తోడు తెగుళ్ల బెడద ఎక్కువైంది. తెగుళ్ల నియంత్రణకు పలుమార్లు పురుగు మందులు పిచికారీ చేసేందుకు పెట్టుబడులు పెరిగిపోయాయి.



నూజివీడు మండలం గొల్లపల్లిలో యంత్రంతో మినుము పంట నూర్పుడి చేస్తున్న రైతులు

ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల దిగుబడి..

ఖరీఫ్‌లో సాగు చేసిన మినుము పంట దిగుబడులు దారుణంగా పడిపోయాయి. ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చిందని రైతులు వాపోతున్నారు. ఇంత దారుణంగా దిగుబడులు పడిపోవడం గతంలో ఎన్నడూ లేదని చెబుతున్నారు. గత ఏడాది ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కాయలు పైకి బాగానే ఉన్నప్పటికీ లోపలి గింజల సైజు పెరగలేదు. దీంతో దిగుబడి పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు నష్టపోతున్నామని, కౌలు రైతులకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు.

పెట్టుబడి ఎకరాకు రూపాయల్లో	
దుక్కికి	6,000
విత్తనాలకు	3,000
పురుగు మందులకు	13,000
మినపతీతకు	6,000
పోగేయడానికి	3,000
నూర్పుడికి	3,000
మొత్తం	34,000

తగ్గిన ధర

మినుములు నూర్పుడి అనంతరం రైతులు కల్లాల్లోనే వ్యాపారులకు విక్రయిం చేస్తున్నారు. ప్రస్తుతం గింజ సైజును బట్టి క్వింటాలు రూ.7,500 నుంచి రూ.8,300 వరకు ధర పలుకుతోంది. అధిక శాతం మందికి క్వింటాల్ రూ.7,500 మాత్రమే చెల్లిస్తున్నారు. గత ఏడాది అయితే క్వింటాల్‌కు రూ.9,700 నుంచి రూ.10,700 వరకు ధర లభించింది. గత ఏడాదే మినుముల సాగు లాభదాయకంగా ఉంది. ఒకవైపు దిగుబడులు బాగా వచ్చాయని, ధర కూడా ఎక్కువేనని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. ఈ ఏడాది పెట్టుబడులు కూడా రాని నేపథ్యంలో అప్పులు ఎలా తీర్చాలో అంతుబట్టడం లేదని వాపోతున్నారు.

రూ.ఒక లక్ష నష్టం



రెండున్నర ఎకరాలు సొంత పొలానికి తోడు మరో రెండున్నర ఎకరాల పొలం కౌలుకు తీసుకొని మినుము సాగు చేశా. దీనికి పెట్టుబడి రూ.2 లక్షలు పెట్టాను. మొత్తం 16 క్వింటాళ్ల దిగుబడి రాగా, క్వింటా రూ.7,800లకు విక్రయించా. కౌలుతో కలిసి రూ.1 లక్ష వరకు నష్టం వచ్చింది.
– రెడ్డి శ్రీనివాసరావు, గొల్లపల్లి, నూజివీడు మండలం

ఎకరాకు రూ.40 వేల పెట్టుబడి



ఎకరం సొంత భూమిలో మినుము సాగు చేశా. సుమారు రూ.40 వేల వరకు పెట్టుబడి కాగా దిగుబడి 3.50 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. క్వింటాల్ రూ.7,500లకు విక్రయించా. రూ.14 వేలు నష్టం వచ్చింది. గత ఏడాది మినుముకు ఎంతోకొంత డబ్బులు మిగలగా, ఈ ఏడాది నష్టం వచ్చింది.
– పోట్రు నాగరాజు, గొల్లపల్లి, నూజివీడు మండలం

నూతన కార్యవర్గం ఎన్నిక

మైలవరం: యూటీఎఫ్ మైలవరం మండల శాఖ మహాసభ యూటీఎఫ్ కార్యాలయంలో బుధవారం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎన్టీఆర్ జిల్లా యూటీఎఫ్ శాఖ అధ్యక్షుడు కుక్కడపు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కె. గంగరాజు హాజరయ్యారు. మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా ఎం. తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శిగా వాడపల్లి వసంతరావు ఎన్నికయ్యారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



ఎ.కొండూరు: పోలిశెట్టిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు బుధవారం పరుగుపందెం, లెమన్ స్పూన్, కబడ్డీ, మ్యూజికల్ చైర్స్, ఖోఖో, వాలీబాల్, వ్యాసరచన, చిత్రలేఖనం, దేశ భక్తి గేయాల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల గురువారం బాలల దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తామని ప్రధానోపాధ్యాయులు ఎ. రవికుమార్ తెలిపారు.

క్రీడా ప్రాంగణం పరిశీలన

ఎ.కొండూరు: కృష్ణారావుపాలెం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ ఎస్సీ గురుకులాల జాయింట్ సెక్రటరీ కె. రాజ్యలక్ష్మి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఏర్పాటు చేస్తున్న భోజన, వసతి సదుపాయాలను కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్యను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు జరిగే పోటీల వివరాలు ప్రిన్సిపాల్ జాయింట్ సెక్రటరీకి వివరించారు. క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ అధికారి ప్రేమావతి పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్స్ ఆవిష్కరణ

పెనుగొలను(గంపలగూడెం): గ్రంథాలయ వార్షికోత్సవాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ పీవీడీఎల్ నరసింహారావు తెలిపారు. గంపలగూడెం ఎంఆర్సీలో బుధవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్, పాంప్లెట్స్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రంథాలయ నిర్వహణ అధికారి జే శ్రీలత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మైలవరం: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మైలవరం సీఐ దాడి చంద్రశేఖర్ అన్నారు. మైలవరంలోని ప్రధాన రహదారుల్లో బుధవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రజా పోరు ధర్నా

ఇబ్రహీంపట్నం: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం తలపెట్టిన ప్రజా పోరులో కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహిస్తామని సీఐటీయూ మండల కార్యదర్శి ఎం.మహేష్ బుధవారం తెలిపారు. నిత్యావసరాల ధరలు తగ్గించాలని, విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం విరమించాలని, మహిళా సంరక్షణకు చర్యలు చేపట్టాలని, వరద బాధితులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలనే డిమాండ్‌లతో ధర్నా చేస్తున్నామని చెప్పారు. ప్రజలు, ప్రజా సంఘాలు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

తిరువూరు: తిరువూరులోని గ్రేడ్-1 శాఖా గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ప్రారంభమవుతాయని లైబ్రేరియన్ పద్మావతి తెలిపారు. ఈ నెల 20 వరకు ప్రతి రోజూ విద్యార్థులకు, పాఠకులకు పలు పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో బహుమతి ప్రదానం చేస్తామని, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చని చెప్పారు.

- **మైలవరం:** మైలవరం శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని శాఖా గ్రంథాలయాధికారి జి. నాగార్జున బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు.
- **నూజివీడు:** స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గురువారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని గ్రంథాలయాధికారి బీసీహెచ్ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. గురువారం చిత్రలేఖనం, ఈనెల 15న వక్తృత్వం, 16న వ్యాస రచన, 18న కళాశాల విద్యార్థులకు క్విజ్, 19న హైస్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తామని, 20న విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతుందని వివరించారు.
- **ఆగిరిపల్లి:** గంథాలయ వారోత్సవాలు గురువారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తామని స్థానిక గ్రంథాలయ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, గ్రంథాలపై అవగాహన ఉంటుందని చెప్పారు.

కనుల పండువగా శ్రీ వారి గిరి ప్రదక్షిణ

ఆగిరిపల్లి: స్థానిక శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామి వారి కార్తిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని బుధవారం శ్రీవారికి నిర్వహించిన గిరి ప్రదక్షిణ కనుల పండుగగా సాగింది. భూనీల సమేత శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ మూర్తులకు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తులను తిరుచ్చి పల్లకి వాహనంపై ఉంచి శోభనగిరి చుట్టూ ప్రదక్షిణ చేశారు. కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి సాయి పర్యవేక్షించారు. ఆలయం వద్ద శోభనాచల అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని తహసీల్దార్ కేవీఎస్ ప్రసాద్ ప్రారంభించారు.



ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి

పెనుగొలను(గంపలగూడెం): వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు పెనుగొలనులో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారి చిత్ర పటాన్ని పల్లకిలో ఉంచి ఊరేగించారు. వీరబ్రహ్మేంద్రస్వామికి అర్చకులు దాములూరు రామలింగేశ్వర శర్మ ప్రత్యేక పూజలు చేశారు. మానవ సేవే మాధవ సేవ అని, అందరిలోనూ భగవంతుడు ఉన్నాడని వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పిన బోధనలు అందరికీ ఆదర్శమని అయ్యప్ప గురు స్వాములు తెలిపారు.

- **తిరువూరు:** శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి సందర్భంగా బుధవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని విఘ్నేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సేవా సంఘ వ్యవస్థాపకుడు తూమాటి వెంకట రామాచార్యుల్లు, సంఘ అధ్యక్షుడు చామర్తి రాంబాబు, కార్యదర్శి బ్రహ్మచారి పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో కోటి దీపోత్సవం



గంపలగూడెం: కార్తిక మాసం చిలుకు ద్వాదశి సందర్భంగా గంపలగూడెం షిర్డీ సాయిబాబా ధ్యాన నిలయంలో కోటి ఒత్తుల దీపోత్సవం బుధవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా గణపతి, దత్తాత్రేయ, ఆంజనేయస్వామి, షిర్డీ సాయిబాబాలకు రామాలయం అర్చకులు దేవజనం శ్రీధరాచార్యులు, రామాచార్యులు ప్రత్యేక పూజలు జరిపారు. మహిళలు కోటి ఒత్తులను ప్రమిదల్లో ఉంచి వెలిగించారు. దీపపు కాంతుల నడుమ ధ్యాన నిలయం నూతన శోభను సంతరించుకుంది. దీపోత్సవం విశిష్టతను అర్చకులు ఈ సందర్భంగా భక్తులకు వివరించారు. గంపలగూడెం రామాలయంలో చిలుకు ద్వాదశిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

33 మద్యం సీసాలు స్వాధీనం

మైలవరం: మైలవరం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ స్క్వాడ్ బుధవారం దాడులు నిర్వహించారు. జి.కొండూరు మండలం భీమవరప్పాడు గ్రామానికి చెందిన కొర్లపాటి మేరిమ్మ అనధికారికంగా మద్యం విక్రయిస్తుండగా ఆమె నుంచి 19 మద్యం సీసాలు, కొత్త కండ్రిక గ్రామానికి చెందిన మాదంశెట్టి శంకర్ నుంచి 14 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేశారు. ముగ్గురు పాత ముద్దాయిలను జి.కొండూరు తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేశారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ శేఖర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాస రచనలో గురుకుల విద్యార్థినికి ప్రథమ స్థానం



విస్సన్నపేట: కళాశాలల స్థాయి వ్యాస రచన పోటీల్లో ఆంగ్ల మాధ్యమంలో నరసాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని కొక్కెరగడ్డ బేబి చైతన్య రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిందని సత్య సాయి సేవా సమితి కన్వీనర్ జగ్గవరపు రంగారెడ్డి బుధవారం తెలిపారు. భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించామని చెప్పారు. పాఠశాలల స్థాయిలో నిర్వహించిన ఆంగ్ల మాధ్యమం వ్యాస రచన పోటీల్లో స్థానిక సెయింట్ థెరిస్సా పాఠశాల విద్యార్థిని జి. కీర్తన జిల్లా స్థాయిలో తృతీయస్థానం సాధించిందన్నారు. విజేతలకు త్వరలో బహుమతులు ప్రదానం చేస్తామని చెప్పారు.

సోషల్ మీడియాను మంచికే ఉపయోగించాలి
సీఐ సత్య శ్రీనివాస్



నూజివీడు: సోషల్ మీడియాను అవసరం మేరకు ఉపయోగిస్తే మంచిదని సీఐ పి.సత్య శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఇంటిగ్రేటెడ్ బాలుర హాస్టల్‌లో బుధవారం రాత్రి సోషల్ మీడియా–అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ సోషల్ మీడియాను మంచి పనులకు వాడాలని, అనుచిత పోస్టింగ్‌లు పెడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కి సమాచారం అందించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి పెట్టి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. ఎస్ఐ జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

నూజివీడు: గొల్లపల్లి హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. జూనియర్స్ బాలుర పరుగు పందెం 100 మీటర్ల పోటీలో విజయ్‌కుమార్, హేమంత్, సాయిహర్షలు, 200 మీటర్ల పోటీలో విజయ్ కుమార్, సాయిహర్ష, కరుణ సాగర్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. బాలికల 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెంలో మేఘన, నందిని, దేవిశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరిని హైసూల్ హెచ్‌ఎం పొట్లూరి రాధికారాణి అభినందించారు.

1,560 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

నూజివీడు: స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చాట్రాయి మండలం పోతనపల్లిలో బుధవారం ఎక్సైజ్ సిబ్బంది చేసిన దాడుల్లో 1,560 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసంచేశారు. 15 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ ఎ.మస్తానయ్య తెలిపారు. ధరావత్తు గౌరమ్మ, ధరావత్తు పార్వతి, ధరావత్తు ధనలక్ష్మిలను అదుపులోకి తీసుకున్నామన్నారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు వై. ఈశ్వరరావు, ఎం. ప్రసాద్ పాల్గొన్నారు.

భోజనం ప్లేట్లు అందజేత



ముసునూరు: పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు చేస్తోన్న సేవలు అభినందనీయమని డీవైఈఓ సేవియా నాయక్ అన్నారు. రమణక్కపేట జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం రామకృష్ణారావు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో హైస్కూల్ పూర్వ విద్యార్థి గోళ్ల రమేష్ విద్యార్థుల సౌకర్యార్థం సొంత నిధులతో 50 భోజనం ప్లేట్లు, కార్యాలయం కోసం నోటీస్ బోర్డును బహూకరించారు. దాతను పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

మహిళలపై దాడులను అరికడదాం : ఎస్ఐ రామకృష్ణ



చాట్రాయి: మహిళలపై జరిగే దాడులను అరికడదామని ఎస్ఐ రామకృష్ణ అన్నారు. స్థానిక వికాస్ జూనియర్ కళాశాలలో అభయ మహిళా రక్షణపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆపదలో ఉంటే 112 నంబర్‌కి ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే 10 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుని రక్షణ కల్పిస్తామని చెప్పారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్ల వలలో పడవద్దన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

నూజివీడు: విద్యార్థులు పాఠ్య పుస్తకాల్లోని విషయాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య ఎంవీ బసవేశ్వరరావు అన్నారు. స్థానిక కృష్ణా యూనివర్సిటీ పరిధిలోని ఎమ్మార్ అప్పారావు కాలేజీ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేషన్ స్టడీస్‌లో బుధవారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం విద్యార్థులు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బసవేశ్వరరావు మాట్లాడుతూ పీజీ కేంద్రం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన భవనాలను త్వరలోనే ప్రారంభిస్తామని, ప్లేస్‌మెంట్ సెల్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రిన్సిపాల్ జె.నవీన లావణ్యలత, కో–ఆర్డినేటర్లు రాజారత్నం, తిరుమలరావు, నాగేశ్వరరావు, అన్వర్ బాషా, కె.ప్రభాకర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.4 లక్షల విరాళం

తిరువూరు: జగన్నాథపురంలోని పాటిమీద దాసాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి తిరువూరు పట్టణ వ్యాపార ప్రముఖుడు కొత్తూరు సత్యనారాయణరావు రూ.4 లక్షల నగదు, అర ఎకరం పొలాన్ని విరాళంగా బుధవారం ఇచ్చారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు వెల్లంకి సురేంద్రబాబుకు సత్యనారాయణరావు, ఆయన కుమారులు ప్రసాదరావు, గంగాధరరావు విరాళాన్ని అందజేశారు.

ప్రకటన
... Mrs. Shriram Finance Ltd. ...
T.V.N. బాబురావు
తేది:13-11-2024

ప్రకటన
... Mrs. Shriram Finance Ltd. ...
T.V.N. బాబురావు
తేది:13-11-2024

ప్రకటన
... Mrs. Shriram Finance Ltd. ...
T.V.N. బాబురావు
తేది:13-11-2024


సాక్షి క్లాసిఫైడ్స్




- కష్టమైన్నీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ:15-40వేలు. ఫ్రీ రూం+ భోజనం. HYD. 6309020999 [HA-98991]
- త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 18K. Ph: 9160900024, 9640400073 [SCA24000627]
- ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692 [M-1253914]
- తణుకు, వేల్పూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 12 గంటలు. ఆకర్షణీయమైన జీతం. ✆ 7799142412, 964014199 [B-786488]
- మర్చంట్ నేవీలో Cruise Shipsలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు, విభాగం అన్ని డిపార్టుమెంట్స్ వ: 18–27, Qly: 10th & అబోవ్, లాయిడ్స్ మ్యారిన్ సర్వీసెస్ Pvt. Ltd, Hyd, T.G., కోయంబత్తూర్ (TN) Ph: 7675982065 [SCA24000632]

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.









నూతన కార్యవర్గం ఎన్నిక

మైలవరం: యూటీఎఫ్ మైలవరం మండల శాఖ మహాసభ యూటీఎఫ్ కార్యాలయంలో బుధవారం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎన్టీఆర్ జిల్లా యూటీఎఫ్ శాఖ అధ్యక్షులు కుక్కడపు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కె. గంగరాజు హాజరయ్యారు. మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా ఎం. తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శిగా వాడపల్లి వసంతరావు ఎన్నికయ్యారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



ఎ.కొండూరు: పోలిశెట్టిపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు బుధవారం పరుగుపందెం, లెమన్ స్పూన్, కబడ్డీ, మ్యూజికల్ చైర్స్, ఖోఖో, వాలీబాల్, వ్యాసరచన, చిత్రలేఖనం, దేశ భక్తి గేయాల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఈనెల గురువారం బాలల దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తామని ప్రధానోపాధ్యాయులు ఎ. రవికుమార్ తెలిపారు.

నష్టాలు మిగిల్చిన మినుము

- దారుణంగా పడిపోయిన దిగుబడులు
- గిట్టుబాటు కాని ధరలు
- ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు నష్టం
- అప్పులు తీరేదెలా అని రైతుల దిగాలు

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో మినుము సాగుకు వాతావరణం అంతగా అనుకూలించలేదు. విత్తనాలు చల్లిన నాటి నుంచి వర్షాలు పడటం, ముసురు వాతావరణం నెలకొని ఉండటంతో పంట దిగుబడిపై ప్రభావం చూపింది. నూజివీడు మండలంలో ఖరీఫ్ సీజన్ మినుము పంట దిగుబడులు దారుణంగా పడిపోయాయి. పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొంది. చేసిన అప్పులు ఎలా తీర్చాలా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే దిగుబడులు రాక, వచ్చినా గిట్టుబాటు ధర లేక రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా మినుము తీతలు, నూర్పుడి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

నూజివీడు: నూజివీడు మండలంలో సుమారు 1500 ఎకరాల్లో మినుము పంటను రైతులు సాగు చేశారు. ఇందులో వెయ్యి ఎకరాలకు పైగా ఒక్క గొల్లపల్లిలోనే సాగు చేశారు. మొర్సపూడి, మీర్జాపురం, పోలసానపల్లి, రామన్నగూడెం, హనుమంతులగూడెం, అన్నవరం తదితర ప్రాంతాల్లో మినుము పంటను సాగు చేశారు. సాగు చేసిన నాటి నుంచి అధిక వర్షాలకు తోడు తెగుళ్ల బెడద ఎక్కువైంది. తెగుళ్ల నియంత్రణకు పలుమార్లు పురుగు మందులు పిచికారీ చేసేందుకు పెట్టుబడులు పెరిగిపోయాయి.



నూజివీడు మండలం గొల్లపల్లిలో యంత్రంతో మినుము పంట నూర్పుడి చేస్తున్న రైతులు

ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల దిగుబడి..

ఖరీఫ్‌లో సాగు చేసిన మినుము పంట దిగుబడులు దారుణంగా పడిపోయాయి. ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చిందని రైతులు వాపోతున్నారు. ఇంత దారుణంగా దిగుబడులు పడిపోవడం గతంలో ఎన్నడూ లేదని చెబుతున్నారు. గత ఏడాది ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కాయలు పైకి బాగానే ఉన్నప్పటికీ లోపలి గింజల సైజు పెరగలేదు. దీంతో దిగుబడి పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు నష్టపోతున్నామని, కౌలు రైతులకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు.

పెట్టుబడి ఎకరాకు రూపాయల్లో	
దుక్కికి	6,000
విత్తనాలకు	3,000
పురుగు మందులకు	13,000
మినపతీతకు	6,000
పోగేయడానికి	3,000
నూర్పుడికి	3,000
మొత్తం	34,000

తగ్గిన ధర

మినుములు నూర్పుడి అనంతరం రైతులు కల్లాల్లోనే వ్యాపారులకు విక్రయిం చేస్తున్నారు. ప్రస్తుతం గింజ సైజును బట్టి క్వింటాలు రూ.7,500 నుంచి రూ.8,300 వరకు ధర పలుకుతోంది. అధిక శాతం మందికి క్వింటాల్ రూ.7,500 మాత్రమే చెల్లిస్తున్నారు. గత ఏడాది అయితే క్వింటాల్‌కు రూ.9,700 నుంచి రూ.10,700 వరకు ధర లభించింది. గత ఏడాదే మినుముల సాగు లాభదాయకంగా ఉంది. ఒకవైపు దిగుబడులు బాగా వచ్చాయని, ధర కూడా ఎక్కువేనని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. ఈ ఏడాది పెట్టుబడులు కూడా రాని నేపథ్యంలో అప్పులు ఎలా తీర్చాలో అంతుబట్టడం లేదని వాపోతున్నారు.

రూ.ఒక లక్ష నష్టం



రెండున్నర ఎకరాలు సొంత పొలానికి తోడు మరో రెండున్నర ఎకరాల పొలం కౌలుకు తీసుకొని మినుము సాగు చేశా. దీనికి పెట్టుబడి రూ.2 లక్షలు పెట్టాను. మొత్తం 16 క్వింటాళ్ల దిగుబడి రాగా, క్వింటా రూ.7,800లకు విక్రయించా. కౌలుతో కలిసి రూ.1 లక్ష వరకు నష్టం వచ్చింది.

– రెడ్డి శ్రీనివాసరావు, గొల్లపల్లి, నూజివీడు మండలం

ఎకరాకు రూ.40 వేల పెట్టుబడి



ఎకరం సొంత భూమిలో మినుము సాగు చేశా. సుమారు రూ.40 వేల వరకు పెట్టుబడి కాగా దిగుబడి 3.50 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. క్వింటాల్ రూ.7,500లకు విక్రయించా. రూ.14 వేలు నష్టం వచ్చింది. గత ఏడాది మినుముకు ఎంతోకొంత డబ్బులు మిగలగా, ఈ ఏడాది నష్టం వచ్చింది.

– పోట్రు నాగరాజు, గొల్లపల్లి, నూజివీడు మండలం

గ్రంథాలయ వారోత్సవాల బ్రోచర్స్ ఆవిష్కరణ

పెనుగొలను(గంపలగూడెం): గ్రంథాలయ వార్షికోత్సవాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ పీవీడీఎల్ నరసింహారావు తెలిపారు. గంపలగూడెం ఎంఆర్సీలో బుధవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్, పాంప్లెట్స్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రంథాలయ నిర్వహణ అధికారి జే శ్రీలత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మైలవరం: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మైలవరం సీఐ దాడి చంద్రశేఖర్ అన్నారు. మైలవరంలోని ప్రధాన రహదారుల్లో బుధవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రజా పోరు ధర్నా

ఇబ్రహీంపట్నం: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం తలపెట్టిన ప్రజా పోరులో కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహిస్తామని సీఐటీయూ మండల కార్యదర్శి ఎం.మహేష్ బుధవారం తెలిపారు. నిత్యావసరాల ధరలు తగ్గించాలని, విద్యుత్ సర్దుబాటు చార్జీల భారం విరమించాలని, మహిళా సంరక్షణకు చర్యలు చేపట్టాలని, వరద బాధితులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలనే డిమాండ్‌లతో ధర్నా చేస్తున్నామని చెప్పారు. ప్రజలు, ప్రజా సంఘాలు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో కోటి దీపోత్సవం

గంపలగూడెం: కార్తికమాసం చిలుకు ద్వాదశి సందర్భంగా గంపలగూడెం షిర్డీ సాయిబాబా ధ్యాన నిలయంలో కోటి ఒత్తుల దీపోత్సవం బుధవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా గణపతి, దత్తాత్రేయ, ఆంజనేయ స్వామి, షిర్డీ సాయిబాబాలకు రామాలయం అర్చకులు దేవజనం శ్రీధరాచార్యులు, రామాచార్యులు ప్రత్యేక పూజలు జరిపారు. మహిళలు కోటి ఒత్తులను ప్రమిదల్లో ఉంచి వెలిగించారు. దీపపు కాంతుల నడుమ ధ్యాన నిలయం నూతన శోభను సంతరించుకుంది. దీపోత్సవం విశిష్టతను అర్చకులు ఈ సందర్భంగా భక్తులకు వివరించారు. గంపలగూడెం రామాలయంలో చిలుకు ద్వాదశిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

33 మద్యం సీసాలు స్వాధీనం

మైలవరం: మైలవరం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ స్క్వాడ్ బుధవారం దాడులు నిర్వహించారు. జి.కొండూరు మండలం భీమవరప్పాడు గ్రామానికి చెందిన కొర్లపాటి మేరిమ్మ అనధికారికంగా మద్యం విక్రయిస్తుండగా ఆమె నుంచి 19 మద్యం సీసాలు, కొత్త కండ్రిక గ్రామానికి చెందిన మాదంశెట్టి శంకర్ నుంచి 14 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేశారు. ముగ్గురు పాత ముద్దాయిలను జి.కొండూరు తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేశారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ శేఖర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాస రచనలో గురుకుల విద్యార్థినికి ప్రథమ స్థానం



విస్సన్నపేట: కళాశాలల స్థాయి వ్యాస రచన పోటీల్లో ఆంగ్ల మాధ్యమంలో నరసాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని కొక్కెరగడ్డ బేబి చైతన్య రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిందని సత్య సాయి సేవా సమితి కన్వీనర్ జగ్గవరపు రంగారెడ్డి బుధవారం తెలిపారు. భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించామని చెప్పారు. పాఠశాలల స్థాయిలో నిర్వహించిన ఆంగ్ల మాధ్యమం వ్యాస రచన పోటీల్లో స్థానిక సెయింట్ థెరిస్సా పాఠశాల విద్యార్థిని జి. కీర్తన జిల్లా స్థాయిలో తృతీయస్థానం సాధించిందన్నారు. విజేతలకు త్వరలో బహుమతులు ప్రదానం చేస్తామని చెప్పారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి

పెనుగొలను(గంపలగూడెం): వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి వేడుకలు పెనుగొలనులో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారి చిత్ర పటాన్ని పల్లకిలో ఉంచి ఊరేగించారు. వీరబ్రహ్మేంద్రస్వామికి అర్చకులు దాములూరు రామలింగేశ్వర శర్మ ప్రత్యేక పూజలు చేశారు. మానవ సేవే మాధవ సేవ అని, అందరిలోనూ భగవంతుడు ఉన్నాడని వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పిన బోధనలు అందరికీ ఆదర్శమని అయ్యప్ప గురు స్వాములు తెలిపారు.

- తిరువూరు: శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి సందర్భంగా బుధవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని విఘ్నేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సేవా సంఘ వ్యవస్థాపకుడు తూమాటి వెంకట రామాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో సంఘ అధ్యక్షుడు చామర్తి రాంబాబు, కార్యదర్శి బ్రహ్మచారి పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం పరిశీలన

ఎ.కొండూరు: కృష్ణారావుపాలెం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ ఎస్సీ గురుకులాల జాయింట్ సెక్రటరీ కె. రాజ్యలక్ష్మి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఏర్పాటు చేస్తున్న భోజన, వసతి సదుపాయాలను కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్యను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు జరిగే పోటీల వివరాలు ప్రిన్సిపాల్ జాయింట్ సెక్రటరీకి వివరించారు. క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా సమన్వయ అధికారి ప్రేమావతి పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ

మైలవరం: కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థి సీహెచ్ దుర్గాప్రసాద్ స్వర్ణ పతకం సాధించాడని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి బుధవారం తెలిపారు. మూడు విభాగాలు బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్, స్క్వాడ్ లిఫ్ట్‌లతో కలిపి 585 కిలోల బరువు ఎత్తి బంగారు పతకాన్ని సాధించి జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యాడని చెప్పారు. విద్యార్థి దుర్గాప్రసాద్‌ను వైస్ ప్రిన్సిపాల్ పి. రంగారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.4 లక్షల విరాళం

తిరువూరు: జగన్నాథపురంలోని పాటిమీద దాసాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి తిరువూరు పట్టణ వ్యాపార ప్రముఖుడు కొత్తూరు సత్యనారాయణరావు రూ.4 లక్షల నగదు, అర ఎకరం పొలాన్ని విరాళంగా బుధవారం ఇచ్చారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు వెల్లంకి సురేంద్రబాబుకు సత్యనారాయణరావు, ఆయన కుమారులు కొత్తూరు ప్రసాదరావు, గంగాధరరావు విరాళాన్ని అందజేశారు.

అనాథ బాలికలకు ఆర్థిక సాయం

తిరువూరు: స్థానిక ఐడియాస్ సేవా సంస్థలో ఆశ్రయం పొందిన ఇరువురు అనాథ బాలికలకు తిరువూరు ఎస్ఐ కేవీఎస్ సత్యనారాయణ బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి 5, 7 తరగతులు చదువుతున్న బాలికల విద్యాభ్యాసం నిమిత్తం ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారని ఐడియాస్ సేవా సంస్థ డైరెక్టర్ అవ్వారి శౌరి తెలిపారు.

నిలిచి ఉన్న బస్సును ఢీకొట్టిన మరో బస్సు

కేతేపల్లి: ఇంజిన్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంతో హైవేపై నిలిచిపోయిన ఆర్టీసీ బస్సును మరో ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటనలో డ్రైవర్‌తో పాటు ముగ్గురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. నూజివీడు డిపోకు చెందిన ఆర్టీసీ లగ్జరీ బస్సు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్తోంది. కేతేపల్లి వద్దకు చేరుకోగానే ఇంజిన్‌లో సాంకేతిక లోపం ఏర్పడి రోడ్డుపై నిలిచిపోయింది. బస్సు లోని ప్రయాణికులను మరో బస్సులోకి ఎక్కించారు. అదే మార్గంలో వస్తున్న ఉయ్యూరు డిపోకు చెందిన మరో ఆర్టీసీ లగ్జరీ బస్సు ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనుక వైపు నుంచి ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ సీహెచ్ శ్రీనివాస్‌రావు రెండు కాళ్లు విరిగిపోయాయి. బస్సులోని ముగ్గురు ప్రయాణికులకు గాయాలయ్యాయి.

ప్రపంచ మధుమేహ (షుగర్) వ్యాధి దినోత్సవ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం 14-11-24 గురువారం (ఉ 7- మ 2 గం) హాస్పిటల్ నందు రక్త పరీక్షలు & మందులు ఉచితం.
ఈ నెల 14 నుంచి డిసెంబరు 14వ తేది వరకు రక్తపరీక్షలపై ప్రత్యేక రాయితీ కలదు.
సీనియర్ సిటిజన్స్‌కి ప్రివిలేజ్ కార్డ్ సౌకర్యం కలదు.
అనురాధ పాలీ క్లినిక్
కార్డియాక్ & డయాబెటిస్ కేర్ సెంటర్
విజయనగర్ కాలనీ, పంటకాలువ హైస్కూలు రోడ్డులో 4 రోడ్ల జంక్షన్ దగ్గర, పటమట, విజయవాడ-10. ✆ 7416547443, 9491658443

బాలాజీ హాస్పిటల్స్ & డయాబెటీస్ సెంటర్
ఫెర్రీ రోడ్, ఇబ్రహీంపట్నం, N.T.R. జిల్లా
❖ MOST ADVANCED LABORATORY & ICU & INTEGRATED DIABETIC FOOT LAB
❖ OPERATION THEATRE SERVICES FOR DIABETES RELATED FOOT INFECTIONS
❖ GEN SURGERY COMPLETE HEALTH CHECKUPS & AFFORDABLE PACKAGES.
DEPARTMENTS AVAILABLE:
* INTERNAL MEDICINE AND DIABETOLOGY
* PULMONOLOGY
* GENERAL SURGERY & PODIATRY
* ORTHOPEDICS
* NEPHROLOGY
* DERMATOLOGY
* IN Patient Services with AC / Non AC Rooms & Gen Wards.
Dr. RSV PHANI KUMAR MBBS, MD (INT MED), DIP DIAB CONSULTANT PHYSICIAN AND DIABETOLOGIST
Dr. D. ANUSHA MBBS, MD (INT MED), DIP DIAB CONSULTANT PHYSICIAN AND DIABETOLOGIST
For Appointment ✆ 91540 64744, 91540 64745
www.sreebalajihospitals.com
location scan Gmaps QR

బాలల దినోత్సవ శుభాకాంక్షలు
"బాల్యంలో మంచి అలవాట్లు అలవడితేనే పెద్దయ్యాక మంచి లక్ష్యాలను సాధించగలరు"
బాలబాలికలందరికీ నా హృదయపూర్వక బాలల దినోత్సవ శుభాకాంక్షలు
మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్
చైర్మన్: కోయ సుధ, మైలవరం

బాలల దినోత్సవ శుభాకాంక్షలు
సమాజములోని గొప్ప వ్యక్తులు చేసిన ఆలోచలను, పనులను, సాధించిన ఘనకీర్తిని, స్ఫూర్తిగా కలిగించుకొని ఉత్సాహవంతమైన విద్యార్థి దశ నుండి బాధ్యత గల పౌరునిగా గుర్తింపు పొందబోయేచున్న చిన్నారులందరికీ
బాలల దినోత్సవ శుభాకాంక్షలు
KUMAR E.M. SCHOOL
NUZVID
PVK RAO MEMORIAL
KUMAR CBSE SCHOOL
KOTHURU (V), NUZVID (M)
పిన్నమనేని వెంకట కుమార్ M.Sc., B.Ed., సెల్: 9848336228
పిన్నమనేని సంధ్యాలక్ష్మి B.Sc., B.Ed., సెల్: 99490 62628

బాలల దినోత్సవ శుభాకాంక్షలు
A Child without education is like a bird without wings
సబ్బినేని శ్రీనివాసరావు M.A., B.Ed., కరస్పాండెంట్
శిక్షణ, క్రమశిక్షణ, నాణ్యమైన విద్యకు నిలయం
త్రివిధ (ఇంగ్లీష్ మీడియం) పాఠశాల
Nursary to X Recognized by govt of AP
నూజవీడు, సెల్: 98850 79227

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ శ్రీనివాస బిజినెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940
■ ఆంధ్రా, నాగార్జున యూనివర్సిటీల ద్వారా Degree, P.G, M.B.A, M.C.A, Authorised Study & Exam Center. డైరెక్ట్ 10th ఒకే సం॥లో ఇంటర్. భవ్య అకాడమీ (Since: 2001) ✆ 97053 35678

REAL ESTATE
■ కేవలం 7లక్షలకే 25 సెంట్లు భూమి, 100 ఎర్ర చందనం మొక్కలతో స్పాట్ రిజిస్ట్రేషన్. మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు ✆ 99861 66407, 96031 84207

PLOT FOR SALE
■ VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, మన్న నూజివీడు రోడ్డు, కంకిపాడులో DTCP, AP CRDA ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర: 90328 90357

SERVICES
GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

WANTED
■ ప్రముఖ MNC Co.లో పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. Postal Agents, Mutual Funds, Teachers, Real Estate, LIC Agents, F.S+PF+ESI+ Incentive. Age 30+ సంప్ర ✆ 98480 57524
■ మచిలీపట్నంలో 10th పాస్ సెక్యూరిటీ గార్డులు, జీతం 13 వేలు మరియు లేడి టెలీకాలర్స్ కావలెను. Whatsapp ✆ 79977 59197, 94927 95141
■ విజయవాడ, భవానీపురంలోని మా ఆఫీసు నందు అనుభవం గల వ్యాన్ & కారుడ్రైవర్స్-3, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ -5 కావలెను. ✆ 9391492620
■ గోసాల, గంగూరు, పోరంకి, కానూరు, బెంజ్ సర్కిల్ & కేసరపల్లి, అంబాపురం ఏరియాల్లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ 12గం. 9840141999, 7386012524
■ డైరెక్ట్ జాయినింగ్: ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో సూపర్‌వైజర్స్, స్టోర్ ఇన్‌ఛార్జి, అసిస్టెంట్స్, డ్రైవర్లు, (ITI, Dip. all) Ex అర్హత కా. రూం + భో. PF, ESI, జీ: 18-32 వేలు. ✆ 888 622 6979
■ వెదల నివారణ సంస్థలో పని చేయుటకు సర్వీస్ బాయ్స్ కావలెను, వెహికల్ తప్పనిసరి, అర్హత: 10th, జీతం రూ: 17,000/-, Timings: 8 AM to 8 PM. సంప్ర॥ 94945 69895
■ క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పని చేయుటకు 10th ఆపై చదివి 30 సం॥ లోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర: Ph No: 888 632 4444
■ Wanted B.Pharmacy (or) D.Pharmacy Certificate Holder. Contact: 87906 04111
■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692
■ మర్చంట్ నేవీలో Cruise Shipsలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు, విభాగం అన్ని డిపార్ట్‌మెంట్స్ వ: 18-27, Qly: 10th & అబోవ్, లాయిడ్స్ మ్యారిన్ సర్వీసెస్ Pvt. Ltd, Hyd, T.G., కోయంబత్తూర్ (TN) Ph: 7675982065
■ Wanted Telecallers (F), Team Leaders (F), Admins & HR Recruiters (F), Qly: Inter, Degree, PG, Sal: 18K+ Incentives+ Bonus. Cont: ✆ 70933 19488, 81422 22869.
■ విజయవాడ గవర్నరుపేట, రామ మందిరం వీధిలో గల ఆటో స్పేర్స్ షాపు నందు పని చేయుటకు పురుషులు (హెల్పింగ్ బాయ్స్) కావలెను. Q: 10th min. వ: 18-30 లోపు, టైమ్ ఉ॥ 9-30 రా. 9 గం॥ వరకు, ఆదివారం శెలవు. ✆ 94403 42389, 80081 23141
■ ప్రముఖ హోల్‌సేల్ నందు పనికి 10th - PG అర్హతగల కంప్యూటర్ ఆపరేటర్ & క్యాషియర్ కావలెను. 8 గం॥ డ్యూటీ, భోజనం + వసతి, ఆకర్షణీయ జీతం. Loc: విజయవాడ. 63013 96546
■ అర్జెంటుగా VJAలో పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్ కావలెను. Q: ఇంటర్, వ: 45 సం॥లు రెడీమెడ్‌లో సేల్స్ గర్ల్స్, బాయ్స్ కావలెను. సంప్ర: 99513 87899
■ రియల్ ఎస్టేట్ Co.HYD, కోకాపేట్, శంకర్‌పల్లిలో విల్లాస్/ప్లాట్స్ సేల్స్‌కై మార్కెటింగ్ Exe. కావలెను. జీ/కమీషన్ + 2వీలర్ + రూం+భో ఫ్రీ, నెలకు రూ॥. ఫ్రెష్/Exp. ఫోన్: 7416886781
■ కష్టపడేవారు కావలెను. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూం+ భోజనం. HYD. 6309020999
■ త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం, జీ : 18K. Ph: 9160900024, 9640400073

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన
ప్రకటన
ప్రకటన

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫిస్ మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922
అధీకృత అధికారి : మొబైల్ నెం. 98498 91226, ఆస్తి తనిఖీ కొరకు : 88866 40777
ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)తో చదువబడే రూల్ 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియచేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.
ఋణగ్రహీతల పేర్లు : మెస్సర్స్ సందీప్ కెమికల్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ : శ్రీ సుగ్గుల సందీప్ కుమార్, తండ్రి : నారాయణరావు, ప్లాట్ నెం.129, 9వ రోడ్డు, ఐడిఎ, కొండపల్లి, ఇబ్రహీంపట్నం - 521228, మెస్సర్స్ సందీప్ కెమికల్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ : శ్రీ సుగ్గుల సందీప్ కుమార్, #401, 1-4-206/1, కపిల వీధి, రైతు బజార్ దగ్గర, భవానిపురం, విజయవాడ - 520 012. వేరొక చిరునామా : శ్రీ సుగ్గుల సందీప్ కుమార్, తండ్రి : నారాయణరావు, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2, సాయి నివాస్ రెసిడెన్సీ, అయ్యప్పస్వామి గుడి ఎదురుగా, గొల్లపూడి, కృష్ణాజిల్లా - 521225. శ్రీమతి సుగ్గుల లక్ష్మీ కుమారి, భర్త : నారాయణరావు, డోర్ నెం.129, గొల్లపూడి, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణాజిల్లా - 521228. వేరొక చిరునామా : శ్రీమతి సుగ్గుల లక్ష్మీ కుమారి, భర్త : నారాయణరావు, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2, సాయి నివాస్ రెసిడెన్సీ, అయ్యప్పస్వామి గుడి ఎదురుగా, గొల్లపూడి, కృష్ణాజిల్లా - 521225. డిమాండ్ నోటీసు తేది: 13-06-2022
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.31-05-2022 నాటికి రూ.3,84,02,722/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి.(ఏవైనా చెల్లింపులు ఉన్నచో మినహాయించబడును)
సెక్యూర్డ్ ఆస్తుల వివరములు PROPERTY ID : SBIN200086354960
కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి గ్రామం, ఐడిఎ, ఎపిఐఐసి ఇండస్ట్రియల్ ఎస్టేట్, అసైన్మెంట్ నెం.1147, డోర్ నెం.30-90 దగ్గర, రోడ్డు నెం.9, ప్లాట్ నెం.129, ఆర్.ఎస్.నెం.114, రివిజన్ సర్వే నెం.114/1ఎ1, 1ఎ3 లోని 1672 చ॥గ॥లు లేదా 1398 చ॥మీ॥లు విస్తీర్ణం (వాస్తవంగా విస్తీర్ణం 1688.62 చ॥గ॥లు లేదా 1370.80 చ॥మీ॥లు) గల స్థలంలోని క్రింది అంతస్తు, మొదటి అంతస్తు & రెండవ అంతస్తులతో గల ఆర్.సి.సి. భవనం & ఎసిసి షీట్ రూఫ్ నిర్మాణంతో గల ఆస్తి శ్రీ సుగ్గుల సందీప్ కుమార్, తండ్రి : నారాయణరావు గారికి చెందినది. (రిజిస్టర్డు గిఫ్ట్ డీడ్ నెం.2350/2008, తేది.03.05.2008, ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ, కృష్ణాజిల్లా) హద్దులు : తూర్పు: 12.0 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం: కొండపల్లి నజ్ పైనర్, పడమర : ప్లాట్ నెం.లు 117,118 యొక్క ఆస్తి, ఉత్తరం : ప్లాట్ నెం.128 యొక్క ఆస్తి.
రిజర్వు ధర : రూ. 1,42,00,000/- ధరావత్తు : రూ. 14,20,000/- బిడ్ పెంపుదల : రూ. 50,000/-
ఇ-వేలం తేదీ : 07-12-2024 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం : తేది:14-11-2024 నుండి 06-12-2024 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇఎండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s PSB Alliance ఇ-వేలం పోర్టల్ : https://ebkray.in/eauction-psb/bidder-registration & https://www.ebkray.in & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.ebkray@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
తేది: 13-11-2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా